# స్వప్న కథ

HYDERABAD

రచయిత

కవికోకిల, కవితావిశారద

జి. జాషువకవి

ప్రకాశకులు

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో

రాజమండ్రి

పునర్ముద్రణ
2000 కాపీలు

CHECKED
JUNE 1981

CHECKED June 85

T
81
J315

CHECKED
1992

సర్వస్వామ్యములు గ్రంథకర్తవి

UNIVERSITY OF HYDERABAD.
Acc. No. ......155.
Date..................
LIBRARY

1954

శ్రీ కొండపల్లి ముద్రాశాల
రాజమండ్రి

## సహృదయులకు.

పోషించు దాతలు లేక వర్తమానయుగమున఼ గవితాకళ సన్నగిల్లినది. "విరంకుశాః కవయః" అను సూక్తి కపార్థములను కల్పించి, వ్యర్థరచనలు సేయు బుద్ధిమంతులు బయలుదేఱినారు. సమదృష్టి యుపన్యాసవేదికల కాహుతియై పోవుచున్నది. దుర్భర దారిద్ర్యము కవుల నాశ్రయించుటం జేసి యుత్తమ కావ్యము లముద్రితములై మూలుగుచున్నవి. ధనవంతుల పసిఁడిసంచులు కారణాంతరములకు ఖర్చుపెట్టఁబడుచున్నవి. పరిస్థితు లెట్లున్నను రచనాకండూతికి గుఱియగు నా కల మూరకుండక స్వప్నకథను ప్రసవించినది. ఇక్కావ్యమున "స్వప్నకథ, అనాథ" యను రెండు కథలు కలవు. ఇందు మొదటిది సమగ్రము, రెండవ దసమగ్రము. ఒకటి మూట గట్టబడిన గాలి, యొకటి సలసల గ్రాగి చిందిన కన్నీటిబిందువు. అసంపూర్ణమైన 'యనాథ' కథ పాఠకులకు వింతగాఁ దోపవచ్చును. కాని, మనోగతభావము సమగ్రముగా వ్యక్తీకరింపఁబడిన మీఁదట నాదృష్టి కిక్కథ సమగ్రము. అందువలన ననాథ పుర వీధులలో విడిచిపెట్టబడినది. కావ్యశిల్పమునకన్న నభిప్రాయ ప్రకటనమే నా పరమావధి. సహృదయులకు నా యుద్దేశము స్పష్టము. వా రాదరించినఁ జాలును; తదితరులతో నాకుఁ బనిలేదు.

నా 'పిరదౌసి' కావ్యమును తమ తండ్రిగారికిఁ గృతి యిప్పించి, పితౄణమును దీర్చికొన్న శ్రీ సింగరాజు మల్లప రాజారావుగారి కోర్కెపై వారి ప్రథమ ధర్మపత్నియుఁ గీర్తి మిగిల్చి చన్న పతివ్రతాశిరోరత్నము నగు శ్రీ సింగరాజు లక్ష్మీ కళావతీదేవి కిక్కావ్యము నంకితము సేయుచున్నాను. ఆమెగారి యాత్మకును, కథానాయికల యాత్మలకును భగవంతుఁడు శాంతి నెలకొల్పుఁగాక!

గ్రంథకర్త.

ఆనందంబునఁ జంద్రమండలమునం
దాసీనవై, యన్నముం
బానీయంబులు మాని, రాట్నమున
జ్యోత్స్నాసూత్రముల్ దీయు న
వ్వా! నీ కెవ్వరుఁ జుట్టపక్కములు లే
రా! సంశయంబయ్యె నా
కా నీరేజవిరోధిలో నలుపు నీ
వా? ఇట్టియా? మట్టియా?

# అంకితము

అకట ! తల్లాప్రగ్గడాన్వవాయసుధాబ్ధి
రాజు, శ్రీ సూర్యనారాయణాఖ్య
సుకవికిఁ గారాలసుతవై యుదయమంది
సిరిగలవారి మందిరము సొచ్చి
కనకంపుఁ బొమ్మలఁ గల్పవల్లీ కమ
లాంబికలను కడుపార, గాంచి
వ్యాధిభూతంబున కన్నంబవై, స్వీయ
కథ యెల్ల నొక స్వప్నకథ యొనర్చు
శ్రీ సింగరాజు లక్ష్మీకళావతిదేవి !
విధుమండలమున జీవించుచున్న
వృద్ధవనితను బోలి బింబింపవమ్మ
శాశ్వతంబుగ నీదు వంశంబునందు
ననుఁగు బిడ్డలయందు నీ కంకిత మిదు
స్వప్నకథయందుఁ గృతి కధిపత్ని వగుచు.

# స్వప్న కథ

## [ప్రథమాశ్వాసము]

ఉ. నేనొకనాఁడు స్వప్నమున
నింగికి రివ్వున లేచి, చంద్రబిం
బానకు దాపునం గనుల
పండువు సేయుచునున్న వింత మై
దానమునందు వ్రాలి, ప్రమ
దంబున దిక్కులు సూచుచుండ, నా
పై నునులేఁత వెన్నెల తు
పానులు వీచె మనోహరంబుగన్. ౧

క. అచ్చెరువు పడుచుఁ బచ్చల
పచ్చిక బయలునఁ జరింపవలెనని, తిరుగం
జొచ్చితి నపు డొక కమ్మని
యుచ్చైర్నాదంబు శ్రవణయుగళిన్ దాకెన్. ౨

ఆ. ఇంద్రధనువువంటి హృదయంగమంబైన
వన్నె చిన్నెలీను వలువఁగట్టి
బాలుఁ డొక్కరుండు కేళి సల్పుచు నుండె
కాఱుమబ్బు డోలికలఁ బరుండి. ౩

ఆ. నన్ను రాచుకొనుచు నలువంకలకుఁ బారు
మెఱుపుఁ దీవియలను నొరయుచున్న

స్వప్న కథ

వాని చక్కఁదనము వర్ణింపవలెనని
కలము నందికొంటిఁ గౌతుకమున.

చ. అతఁడు, కికాకిక న్నగి, వి
యత్తల మెల్ల ధ్వనించిపోవ, స్వా
గతము కవీశ! ర మ్మిచటి
కొలువగట్టున నున్న రత్నరం
జితమగు నస్మదీయ గృహ
సీమను నించుక విశ్రమించి, నీ
కథ వివరింపుమం చెదురు
గా నడచెం గుఱు అల్లలాడగన్.

క. కలయో! నిక్కువమో! యను
తలంపు చిత్తంబునందుఁ దళుకొత్తఁగ, భూ
తలమునఁ బడియెదనో యని
యులుకుచు, గగనమునఁ దిరుగుచుంటి నతనితోన్.

మ. మొలిచెన్ ఱెక్కలు మూపునం బులకరిం
పుల్ దేహమం దెల్ల శో
భిలె, మాధుర్యములైన భావములతో
విస్వేధిఁ బొన్నంగి పి
ట్టలతోఁ దేలికగాఁ జరించితి మఖండం
బైన వేగంబునన్

దలపై ముత్తెపుగుత్తులట్లు గ్రహము
ల్దారల్ ప్రకాశింపఁగన్. ౬

గీ. గగన గంగమ్మ కవ్వలిగట్టునందు
దేవతలు స్నానమాడెడు రేవుపొంత
రాజహంసల పాదముద్రలు రహించు
విసుకతిన్నెల వ్రాలితి మిద్దఱమును. ౭

ఉ. ప్రాకిన యేలకీ లతల
పందిటితోఁడ, సనాతనంపు నా
జూకుల కిక్కయైన యొక
సుందర సౌధముఁ జొచ్చి చూచినా
మేకులు రాట్నముం గలుగు
వృద్ధవిలాసినిఁ బ్రాయ మంతయున్
జీకినదాని, వెండి నగి
షీ పని దంతపుఁగట్ల పీఁటపై. ౮

ఉ. చూపులు వాడిపోయినవి
శోభిలు దేహపటుత్వ మెన్నఁడో
కోపము సేసె, యౌవనముఁ
గూరికె నా యనువారు బిడ్డలుం
బాపలు లే రహో! తుహిన
మండల మెన్నఁడు సొచ్చియున్నదో

యోషికమాత్రమే నిలిచి
యున్నది తోడయి గ్రుడ్డి గువ్వకున్. ౧౦

క. పదముల చప్పుడు విని మా
కెదురు నడచివచ్చి మధురహృదయంబున న
ప్పుదిరెం దేదుల బాలుని
వదనము ముద్దాడి విపుల వాత్సల్యమునన్. ౧౧

గీ. తేరకొని చూచి పిలిచి, యాతిథ్య మిచ్చి
నాయనా ! రమ్మటంచుఁ జందనపుఁ బీట
వయిచి భుజియింపుఁడని న్నాకు బాలకునకుఁ
దామరాకులలో సమృతంబు వోసె. ౧౨

చ. ఎలమి సముద్రపుం జిలుక
యాకల కుంచియఁ బూని తాటిక
మ్మల భర మోపలేని జిగి
మాలిన కర్ణము లూఁగియాడఁ గో
మలమగు జాజిపూవుల దు
మార మలంది చరించు లేఁత గా
డ్పు రొలయ వీచుచుండె నగు
మోమున సాదర వీక్షణంబులన్. ౧౩

క. మునలమ్మ చేతియన్నము
మెసవుచు బాలకునితోడ మెలఁగుచు నేదో

వ్యసనమునఁ జిక్కి మఱచితి
వసుంధరాతలము రెండుపదివాసరముల్. ౧౪

సీ. ముంజేత వడు వెన్నపూసముద్దలవంటి
మింటిచుక్కలతోడ మేలమాడి
మొగలి పుప్పొడివర్షమును బోలు తఱచైన
పొగమంచు తెరల దోబూచులాడి
కటికి సంధ్యాగ్నిలోఁ గరఁగిపోవని క్రొత్త
స్వాతిమబ్బుగుఱాలస్వారి జేసి
చదలేటినీట మజ్జనమాడు తెరగంటి
రాచకన్నెలమీఁద రాలు రువ్వి

ఆ. మంచువాలు చందమామమండలమున
నిల్లు మఱచి తిరుగు పిల్లవానిఁ
గ్రమ్మరింప మూడు కాళుల ముసలమ్మ
తిరుగుచుండు నౌర! దినదినంబు. ౧౫

క. ముక్కున నూపిరి నిలిచిన
దిక్కు దెసయు లేని ముసలితెఱవ సహనమున్
జక్కని గుణంబుఁ గనుగొని
యక్కజపడుచుందుఁ బ్రత్యహంబు నెడందన్. ౧౬

మ. ఒకనాఁ డగ్గలమైన వేగమున నే
యుం జేరలున్ తైక లిం

కొంకనాఁ డింపుదలిర్ప రాట్నమున దీ
యుం జంద్రికాధారలన్
చికిలీజేసిన పట్టునూ ల్జిలుఁగు వ
న్నెల్ గన్నులన్ దన్ప, దై
విక శక్తుల్ గల వృద్ధురాలికడ స్తం
భించుం దిశాగోళముల్. ౧౪

క. అవగారి చిత్రచరితము
సవిస్తరముగా నెఱింగి చనవలెనని, దూ
ది వడుకుసమయంబునఁ జే
రువగాఁ గూర్చుంటి నొక్క రో జుదయమునన్. ౧౫

చ. కరమున దూదిపింజలు, మొ
గంబున నవ్వు దుఱంగలింప, న
న్నరసి, "విశేషమేమి? కొడుకా!" యని
తీయఁగఁ బల్కరించినం
జరణము లంటి మ్రొక్కి, "దివసంబులు
పెక్కు గతించె, నేను చం
దురుని పొలంబుఁ జేరి, కృపతో ననుఁ
గ్రమ్మఱఁ బంపుమవ్వరో!" ౧౬

ఉ. నీవు మహత్తు గల్గిన మ
నీషిణి, వెన్ని యుగాలు దాటె న

వ్వా ! వనజారిలోకమున
వాసము సేయఁదొడఁగి, యెవ్వరి
భావుకుఁ ? డాప్తులుం గులము
వారు గలారటె ? మర్త్యకాంతవో ?
దేవతవో ? వచింపుమని
తీయని పల్కున హెచ్చరించితిన్. ౨౦

క. ముగ్గిన పండగు నమ్మ్రది
వగ్గది విని రెండు మూడు బాష్పకణంబుల్
నిగ్గుడిగియున్న చెక్కులు
డిగ్గన్ గాద్గదిక సంఘటిలిన యెలుఁగునన్. ౨౧

గీ. నా వయస్సెంతొ చంద్రమండలము వయసు
నించుమించుగ సరిపోవు నెంచిచూడ
నా చరిత్రంబు నిన్న మొన్నటిది గాదు
యెన్ని యుగములు దాటిపోయెనొ కుమార ! ౨౨

సీ. ఆకాశరామ నీళ్ళాడు చక్కదనాల
బుడుతచుక్కల కెల్లఁ బురుడువోసి
అలవోక నిండు జాబిలి రాట్నములమీఁద
మేలైన వెన్నెల నూలు వడికి
విభుని దుర్దశఁ జూచి విలపించు రోహిణీ
నారీవతంసంబు నూఱడించి

గ్రహణకాలమునందుఁ గలుషితంబై పోవు
నుడుపతి పుట్టంబు లుదికిపెట్టి

గీ. ప్రసవవేదనఁ బడు వేల్పుబడతుకలకు
పీను మిగిలిన మంతరసాని నగుచు
నమవసకుఁ గూడఁ గన్ను మూయను కుమార!
కవులు వర్ణించు జింకను గాను నేను. ౨౩

ఉ. ఏను పరోపకారమున
కే తనువెల్ల వ్యయించినాను, అ
జ్ఞానులు దాచుకొందురు క్ష
ణక్షణ కర్కశతైలయంత్ర మె
వ్వానిబలంబుఁ బిండ దొక
పక్షమున న్నశియించు చంద్రుఁడున్
మానునె? విశ్వలోక సద
నానకు సున్నముఁ గొట్టుచేతలన్. ౨౪

ఉ. నేనొక రెడ్డిసానికి జ
నించిన మానవకాంత నన్న నా
దీనచరిత్రలోన విన
దించు రసంబు విషాద మందులో
నానిన గుండెతోడ గగ
నంబున కెక్కితిఁ, జావు లేదు నా

మేనికిఁ జంద్రమండల స
మిద్ధ సుధాశనకారణంబునన్. ౨౫

క. జననీజనకులు నేఁ బొడ
మిన రెండవవారముననె మృత్యువునకు భో
జనమై, చనినా రే నపు
డనాథ నయి గుడిసెలోన నఱచుచు నుంటిన్. ౨౬

గీ. తల్లిదండ్రులఁ జంపిన దానవి యిది
యాదరించిన నేమి ప్రమాద మగునొ
యనుచుఁ గొఱకొఱలాడి న న్నంటరయిరి
పౌరకాంతలు; భీతి గొప్పది గదన్న ! ౨౭

గీ. పది దినాలకు ముందు గర్భమునఁ బండి
నిదురవోయిన చిన్నారి నిర్మలాత్మ
యాఁకఁటం దూలు ప్రత్యేక వ్యక్తియయ్యె
నవని భౌతికమైన దేహమునఁ జొచ్చి. ౨౮

గీ. గుడిసెకొప్పున నెన్నఁడో గూఁడు గట్టి
డాగుకొనియున్న కొండొఁక నాగమయ్య
వాని డాపునఁ బెట్టిన తేనెపట్టు
ముట్టెతో నొత్తెఁ గ్రొందేనె బుట్టిపడఁగ. ౨౯

క. వా యెండ నేడ్చు నా కా
తీయని మధురసము కంఠదేశంబున నా

ప్యాయముగఁ గురియ రోదన
నేయుట మానితిని కొంతసేపు కుమారా ! ౩౦

క. కాలముచేసిన తల్లి, త
దాలయమున నాగమయ్యెయై నిలిచెనొ ! కా
కీలాటి వింత గలదే ?
వ్యాళములకు మానవులకు వైరంబుగదా ! ౩౧

చ. గరిపెడు పాలు నా చిఱుత
కంఠమునం దిడువారు లేకపో
యిరి కొడుకా ! యనుంగు జన
యిత్రి దివంబు నలంకరించినన్
గరుణకుఁ దావలంబగు నొ
కానొక పేదకుటీరమందు నేఁ
బెరిగితి రెండునాళ్లు విల
పించుచు సర్పము పిండు తేనెలన్. ౩౨

మ. ఒక రే యాకలి దీఱి యంగకములం
దుల్లాస ముప్పొంగ. నూ
రక మింటిం గని నవ్వుచుంటి నతి జీ
ర్ణంబైన మాయింటిలో
నికి లేవెన్నెల చేతులం జొనిపి నా
నిగ్గుం గపోలంబు లం

టి కృపాశీతలదృష్టులం బుడుకుచుండెం
జంద్రుఁ డుత్సాహియై. ౩౩

చ. శిరమున నున్న రత్నమణి
చెమ్మగిలం బడగెత్తి యాడుచుం
దిరుగుచునుండె మండలగ
తి న్ననుఁ బెంచిన పాఁపతల్లి మం
దిరముకొనన్ సమస్త ధర
జీవలయంబును గాఢనిద్రలో
గుఱకలు పెట్టుచుండెఁ బసి
కూనమనంబువలెం బ్రశాంతమై. ౩౪

మ. అలరుం బాన్పుల నున్న దంపతుల గా
ఢాశ్లేషణం గంది వె
న్నెలపన్నీటను దాప మార్చుకొనుచుం
డె న్మందవాతూలముల్
నెల మాపేదకుటీరమస్తమున నూ
నెన్ బాదముల్, రెండు జా
ముల యీ దేర్పడియె న్నిశాసతికి భీ
ముం డయ్యెఁ గాముండునున్. ౩౫

ఉ. ఎప్పుడు కన్నుగూర్కితినొ!
యేనపు డింకొక లోకమందు మా

యప్పయు నంబయు న్నను (బ్రి
యంబున గౌ(గిట(గ్రుచ్చి కన్నులన్
జిప్పిలు బాష్పపూరముల
చే నభిషేక మొనర్చి, యేదియో
చెప్పుట వింటి దత్తుహీన
శీతలదృష్టుల దేలిపోవుచున్. ౨౬

గీ. కాచగోళంబులో దీపకళికవోలి
కంటి కగుపించుచున్నది కడుపు(జిచ్చు
వేయి వచింపనేల సక్కాయమందు
నాస్వరూపంబులేని స్థానంబులేదు. ౨౭

గీ. తనివిదీరక ముద్దాడు తల్లిగారి
యమృతమయమూర్తి నాకు (బ్రత్యక్షమయ్యె
నాకుటీరంబు, నారూపు, నాయుయేల
దిక్కు దెస లేని నా ఘోరదీనదశయు. ౨౮

మ. పరలోకంబున దేహము న్మఱచి, స్వ
ప్నస్వల్పసంతోష మే
దురితస్వాంతత దల్లియంకతలమం
దు న్నిల్చియున్నట్టి నా
పరదా బూడిదపాలుగా, గుడిసెప
జ్జన్ వెక్కలల్లార్చి, కు

కు్క్కురుకో యంచును గోడి కూసి నను మే
ల్కొల్పెన్ వికారధ్వనిన్. ౩౯

గీ. ఉదయ సూర్యుని కిరణంబు లొక్క టొకటి
నా కుటీరంబు కప్పు కన్నములనుండి
పసిడితీవెలవలె జొచ్చి ప్రాలుచుండె
సలలితములైన తల్లి చూపులవితాన. ౪౦

గీ. కడుపుపండిన యొక సాలెపడతి మిన్న
ప్రియముతో నన్నుఁ గొనిపోయి పెంచుకొనియెఁ
దనదు సంతాన మనెడు ముత్యాలమాలఁ
గొలికిపూసనువలెఁ జూచుకొనియె నన్ను. ౪౧

క. ఇంతంతదాననై భగ
వంతువికృపఁ జపలశైశవంబుఁ గడచి ని
శ్చింతంబు నమల సుమనః
కాంతంబగు బాల్యదశను గడచితి నంతన్. ౪౨

చ. మిసమిసలాడు యౌవనము
మేలిమి బంగరువన్నె మేనికిన్
బొసఁగె గులాబి బుగ్గలకుఁ
బోడిమి హెచ్చె నలంక్రియక్రియా
వ్యసనమునందుఁ జిక్కి మగ
వాని సమక్షముఁ గాంక్ష సేసితిన్

గుస గుస ముచ్చటల్ వినుట
కున్ మనసయ్యె రహస్య మేటికిన్. ౪౩

గీ. చణకుచణకున దొణికి విన్యసము సేయు
జలభరితమైన బిందె బుజానఁ బెట్టి
యువకులకుఁ గోర్కు లూరఁ గొండొకదినమున
నచ్చపు బొయారమున నీరు దెచ్చుచుంటి. ౪౪

చ. తిరిపెపుఁగూటికై బడుగు
దేహము నీడిచికొంచు వీథులన్
దిరిగెడు పేదవాఁ డొకఁడు
దృష్టిపథంబున గోచరించినన్
గరుణ వహించి, యాతని మొ
గంబు నెగాదిగఁ జూచి, గేహమున్
మఱచి, సజీవ విగ్రహము
మాదిరి చేష్టలు దక్కి నిల్చితిన్. ౪౫

గీ. వానిమోమునఁ గల దైన్యభావమునకు
కఱఁగిపోయిన నాగుండెకాయనుండి
పైకుబికివచ్చు కన్నీటివఱదలోన
నోలలార్చితి నానిల్చియున్న నేల. ౪౬

ఉ. కారుమొయిళ్ల గ్రమ్మిన మొ
గంబునఁ బేదఱికంబు ముద్ర చె

న్నారఁ బనాదు లూడిన వ
యస్సునఁ గంచము చేతఁబట్టి యా
హారముకోసమై తిరుగు
నాముసలయ్య కటాక్షముల్ నిరా
ధారుచిరంబులై, పలుక
సాగె దయాంకిత భావగీతముల్. ౪౭

గీ. ఒకఁడు చిన్నమ్మ కరదోల నూగుచుండ
నొకఁడు పెద్దమ్మ కటికిదృష్టికిఁ దపించు;
ప్రకృతి జనయిత్రి యనుఁగు గారాల సుతుల
నొకని ద్వేషించు నొకని నభ్యుద్ధరించు. ౪౮

క. చిన్నప్పటినుండియు నా
కన్ను పరుల కష్టములను గని యోరువలే
దన్నా! బడాయిగా దీ
వెన్నెల నాకనుల నుద్భవించుచు నుండున్. ౪౯

క. నా సౌందర్యశ్రీలకు
దాసుండై కట్టుపడ్డ తరుణుం డొకఁ డా
శ్వాసించు నెపముతోడ
న్నాసన్నిధి కరిగి, చిన్ననవ్వులు గురియన్. ౫౦

గీ. 'రాజవీధిని శృంగారరసము లొలుక
జలముఁ గొనివచ్చు పట్టుగాజుల పడంతి

మోదుగుం బుష్పమట్లు నెమ్మొగము గంద
దుఃఖపడియెదవేల హేతువులు లేక? ౫౧

సీ. బాలాతపంబు చుంబనము గావింపని
చిఱుతబుగ్గలు సొమ్మసిల్లిపోయె
పసుపుఁ బూతలతోడఁ బనిలేక శోభిల్లు
చిన్నారి మేన ముచ్చెమట వోసె
పడుచువారికి రాయబారంబుఁ బంపించు
కన్ను లశ్రువు లూరి చిన్నవోయె
ప్రణయదేవత కాఁపురము సేయఁ దగియున్న
వదనలావణ్యంబు వట్టిపోయె

ఆ. దర్శనీయమైన త్వద్విలాసమునకు
ముజ్జగంబు మంత్రముగ్ధమయ్యె
జలభరమున నీభుజంబు గ్రుంగఁ దొడంగె
బిందె దింపుమందువే లతాంగి!’ ౫౨

. అని పలుకరించు యువకునిఁ
గనుఁగొని కనుఁగొనక యోరగాఁ దొలఁగి గృహం
బున కేగుదెంచి, విషయము
జనయిత్రికిఁ జెప్పి నాఁటి సాయాహ్నమునన్. ౫౩

. నేను వడకిన నూలు మగ్గాన దార్చి
తల్లి యనుమతి నర్ధరాత్రమున కేను

సత్వరంబుగ నాయు గజాల బట్టి
నేసి యొసఁగితి బేదవానికిఁ గుమార! ౫౪

గీ. నాఁడుమొదలుగ నాభోజనంబునందు
సగము నిరుపేద కిడి తక్కుసగముతోడ
జీవనము సేయుచుంటి, నా జీవితంబు
సార్థకం బయ్యెనని పురజనులు వొగడ. ౫౫

ఆ. నన్ను బెంచు నతివ కన్నసంతానంబు
వాసికెక్కునన్నఁ బగ వహించి
గాసిపెట్టసాగెఁ గాలక్రమంబున
మారుతల్లి దివికి జారిపోయె. ౫౬

ఆ. ఆ యసూయ పెద్దదై యక్కసెల్లెండ్రు
ఇల్లు వెడలనడచి రేమి సెప్ప
బిచ్చగానితోడ భిక్షుకురాలనై
యందలేనిదాన నయితి నన్న! ౫౭

క. ధనవంతుఁడు దొంగభయం
బున దల్లడ మందినట్లు పురవిటనిచయం
బునకుఁ దలంకితి నెఱజ
వ్వనమునఁ దులదూఁగు మందభాగ్యఁ గుమారా! ౫౮

గీ. పాప మీశీలవతి కెంత పాటు వచ్చె
ననుచు నొకనాఁడు రెండు నా శ్చచట నిచట

నన్నముం బెట్టి కొందరు మిన్నకుండి
రంతియ కదన్న ! మనుజుల యాదరింపు ? ౫

చ. మిలమిలనాడు మేనిపయి
మృత్తిక బేరుకొనెన్. ప్రసూన కో
మలత నశించె. వస్త్రములు
మాసి క్రమంబుగ జీర్ణమయ్యెఁ. జూ
పుల నిశితత్వముం బలుకుఁ
బొందిక తొంటి యొయారపున్నదల్
దొలఁగె, దరిద్రదేవి కృప
లో నొక లోపము లేకపోవునే ? ౬

క. హెచ్చిన యాకఁట బ్రతికియుఁ
జచ్చిన గతిఁ జూపరుల కసహ్యముగఁ బురిన్
బిచ్చం బెత్తెదు ననుఁ గని
పిచ్చిదనుచుఁ బేరుపెట్టి పిలిచిరి పౌరుల్. ౭

క. సుకములకు దూరమై కూ
టికి గుడ్డకు రోసి తల్లడిలువేళను మా
నక పోషణఁ జేసితిఁ గా
టికిఁ గాళులు సాచు నక్కడింది దరిద్రున్. ౮

గీ. లేమిచేఁ గందిపోయిన నా మనస్సు
నందు సంతృప్తి తాండవ మాడఁదొడఁగె

విలసితమూలైన కలిమిలేములను గూడ
కదలు పరికించునెడల సౌఖ్యంబు గలదు. ౬౩

క. ఓరంతప్రొద్దులను బరి
చారికవలె ముసలివాని చరణంబులు వే
సారక భజించు నన్నొక
జారిణి యని తలఁచి నింద సలిపిరి లోకుల్. ౬౪

క. ఇతఁడుం బండ్లూడిన పెను
ముతుకుం డిది ముద్దరాలు పొసఁగదనక యి
ట్లతికించుచుండ్రు లోకులు
సతులకుఁ బురుషులకు నోటిచాపల్యమునన్. ౬౫

గీ. స్వాంతమునెఱుంగు దుర్భిణీయంత్రములను
నలువ సృష్టించియున్న మానవుని జిహ్వ
యనృతము సృష్టిసేయునా? యవక తవక
గమన ముండున? భువనచక్రమున కిట్లు. ౬౬

సీ. ఒక లేమ కసరి కుక్కకు బోలి పులిసిన
పిడికెడెంగిలి కూడు విసరివేయ
ఒక తల్లి సహజధార్మికురాలు కరుణించి
కమ్మనికూరలుం గబళమేయ
ఒక చుప్పనాతి పెట్టకపోయకయ నోటి
కండూతిఁ బరుషవాక్యములు వలుక

ఒక కుటుంబిని నన్ను వికటానఁ గని యింటఁ
దూరఁబడి గడియ వైచుకొనియుండ

ఆ. ఒక్కనాఁడు గుడిచి యొకనాఁడు పస్తుండి
నెత్తికొంగుమీఁద నిదురవోయి
ముసలివానితోడ మూడేండ్లు కష్టాంత
నాటకంబు నడపినాను నేను. ౨౪

ఆ. పేదఱికము పెద్ద వింత విద్యాశాల
దానిలోన లజ్జ గానఁబడదు
ఉదర మొజ్జ యగుచు నోరంత ప్రౌఢులు
నేర్మి విద్దె నేర్పుచుండు నచట. ౨౫

క. 'అబలను దరిద్రురాలను
కబళం' బని యొక్క యింటికడ నిలిచితి బా
ధలఁ బున్నవాఁడ నొకనాఁ
డబలామణి యోర్తు రాజహంస నడకతోన్. ౨౬

ఉ. గుమ్మము చేరవచ్చి పలు
కుంబులకందము గుమ్మరించుచున్
'కొమ్మ! మొగంబు తామరప
కోరకముం బలె నీదు లేఁత ప్రా
యమ్ము వచించుచున్నది క
టా! జవరాల వినుంపగజ్జలా

న్నమ్మకుఁ జిక్కినావు మహి
షాంగనకుం జిగురాకు పోలికన్. ౭౦

చ. ఋణము లొనర్చి, నాదు మగఁ
డీలిగె నాకనిపించు నాలుగం
కణములమిద్దె బచ్చులమొ
గంబునఁ బెట్టితి నద్దెకొంపలో
మిణుకుచు సొమ్ము లమ్ముకొని
మెక్కితి నిన్నటిదాక దేహధా
రణ మెటు సాగునో ? విధవ
రాలను బిడ్డలకేమి పెట్టెదన్ ? ౭౧

గీ. దానకండూతి గలుగు హస్తంబు నాది,
పేదవారికి లే దనలేదు నేను
బిచ్చ మిడలేని నారిత్త వేడియూర్పు
లందుకొన్నావు మందభాగ్యవు, నిజంబు.' ౭౨

మ. అని కంటన్ దడిపెట్టు నయ్యతివ సౌ
మ్యస్వాంతమున్ గూలిపో
యిన సంసారచరిత్రమున్ బరుల కే
దే పీయనై లేమియం
దును విట్టూర్పు విగుడ్చు చానగుణ మా
దుర్దాయ నామానసం

బున నానంద విషాద మేఘపటలం
బున్ దీర్చె గాఢంబుగన్. ౬౩

క. నీకన్న మందభాగ్యు ల
నేకులు గలరమ్మ చూచితే లోలాక్షీ ?
యాకుల మాకుల మస' కని
యాకారము లేని యంతరాత్మ వచించెన్. ౬౪

ఉ. ఆమె పదాల వ్రాలి నిట
లాంచల మంట నమస్కరించి సా
ధ్వీమణి ! మందభాగ్యులగు
పేదల వాతఫలంబుగాక నీ
ధామము లేమి దేవతకుఁ
దావలమౌనె ? ప్రశాంతిదీపమం
దాముద మింకునే ? పరహి
తార్థుల కిట్టి విపత్తు మూఁడునే ? ౬౫

గీ. అనుచుఁ గన్నీటిపలుకుల ననునయించి
నా గడించిన నాలుగణాలడబ్బు
ప్రియముతో బాపసమ్మ కర్పించుకొంటి
జన్మ తరియించెనని చిత్తశాంతిఁ గంటి. ౬౬

శా. ఈడున్ జోడును లేనిసంపదల నూ
యే లూఁగు సంపన్నులన్

మూఁడంతస్తుల మేడ గట్టుకొని సం
తోషించుచున్నట్టి మా
ర్వాడీవర్తకుఁ డొక్కరుండు మును నా
వాల్యాపుగాయాలచేఁ
బీడింపంబడువాఁడు నా వదనమున్
వీక్షించి గుర్తించుచున్. ౭౩

ఉ. అక్కటా! సాలెవారి జవ
రాలవు గావొ లతాంగి! నీవు? నీ
చక్కఁదనంబుఁ దొల్లిఁటి మ
జా! యెటు వోయె? బజారులోన నీ
చక్కని వాలుఁజూపులు ర
చించిన తుమ్మెదతోరణాలలో
సుక్కిరిబిక్కిరై సొగయు
చుండెగదా! మగవారి చిత్తముల్. ౭౪

క. కదలేని కాలవాహిని
సుడిగుండము లెన్ని గలవొ! చూచినవాఁడున్
పడిదుడుకు లేక బ్రతుకుం
బడవ నడుపుకొనినవాఁడు వసుధం గలఁడే? ౭౫

క. అని తొంటి కొద్ది పరిచయ
మున నాయెడ వింత సానుభూతి నెఱపి త

ద్ధనవంతుఁ డాదరంబున
దినవెచ్చం బీయ నమ్మతించె ముదమునన్. ౭౦

గీ. ధనికుఁ డిడుచుండు దినవెచ్చమును గ్రహించి
పేదవడియున్న బ్రాహ్మణవిధవ కొవఁగి
కోరి వృద్ధునిఁ బోషించుకొనుచు నుంటి
నలుపురిండుల భిక్షాటనంబుఁ జేసి. ౭౧

ఉ. ఏ నొకనాఁడు భిక్షఁ గొని
యింటికి వచ్చితి నర్ధరాత్రి లేఁ
డావఠ లేవి వృద్ధుఁడు గృ
హంబున నాతని చింపిగుడ్డలున్
వాని పదాంబుజంబులను
వాయని తాతలనాఁటి చెప్పులున్
గానఁగనయ్యె ముంతయును
గంచముఁ జింతులుఁ బిందులుం బలెన్. ౭౨

క. అందందు వెదకి చూచితి
నెందు నతని జాడ లేమి హృదయము వగులన్
గ్రిందంబడి పొరలుచు నా
క్రందన మొనరించితిని మొగంబున్ గందన్. ౭౩

శా. క్రేణుల్ గట్టిరి పౌరు 'లేమిటిది బ
చ్చెన్ వృద్ధుఁ డేమయ్యెనే

యేణీలోచన! తప్పవం' టనుచుఁ ద
          ద్వృత్తాంతమున్ జెప్పినన్
'జాణా! వృద్ధుని జంపితే' యని యమ
          ర్షస్వాంతులై తిట్టుచున్
ఠాణాకుం గొనిపోయి రిద్ద, రది గూ
          డం బాడియౌ నెంచినన్. ౭౪

ఉ. ఆచెఱసాల జాలకము
          లందుఁ బ్రసన్నముఖాంబుజంబునన్
దోఁచి కటాక్షమాలికల
          తో నభిషేకముఁ జేసి ప్రేమవా
చా చతురత్వ ముట్టిపడ
          సాంత్వనముల్ వచియించుచుండు న
బ్బాచులతేనివంటి శుభ
          మూర్తి యొకం డల వృదు నాకృతిన్. ౭౫

క. తాతా! యెందుంటివి? నా
యాతనలకుఁ బార మున్నదా? యని, చింతా
ఘాతమున నలిగిపోయిన
చేతంబున నఱచి, సొమ్మసిల్లి పడుటయున్. ౭౬

గీ. ఘంటఁ గొట్టిన లీల నాకర్ణయుగళి
మ్రోయుచున్నది దేవతామూర్తిగళము

స్వప్నముం గాదు జాగ్రదవస్థ నున్న
నాకు వినవచ్చె వక్ష్యమాణంబుగాను. ౨౦

క. దీనులపాలిఁటి భాగ్యపి
ధానమ ; నాతల్లి ! నీ సుధాజీవితగా
థానవ్యకుసుమసురభిళ
మై నాహృదయంబు స్వర్గ మానందించెన్. ౨౧

చ. మొలిచిన యౌవనంబు వృథ
వుచ్చి. దరిద్రుల దేబెరింపు చూ
పులను గఱంగి, స్వీయసుఖ
ముం బలి యిచ్చిన మచ్చెకంటి ! చిం
తిలవల దూఱడిల్లుము వి
నిర్మలమైన భవచ్చరిత్రలో
వెలసిన నిందలన్ దుడిచి
వేయును కాలము సత్యబద్ధమై. ౨౨

గీ. కోరుకొనుమమ్మ ! తల్లి ! నీకొంగునిండ
వరము లిచ్చెదనని సమీపమున పిలిచె
మూడుగాళుల ముసలయ్య గాఁ దతండు
బ్రహ్మతేజస్వి ! యొక వేల్పుఁబడుచువాఁడు. ౨౩

గీ. కలుషగర్భితమైన భూవలయమందు
నేను జీవింపలే నరనిముసమైనఁ

దావకపదాబ్జముల సన్నిధానమునకు
నన్నుఁ గొనిపొమ్మనుచుఁ బల్కినానొ లేదొ। ౯౧

ఉ. ఒక సుడిగాలి రివ్వన మ
హోద్ధతి నాకడ వీచి, నన్ను మిం
టికిఁ గొనివచ్చి చంద్రధర
జీ విన్ముసంబున నిల్చిపోయె, న
ర్భకు నన్నుఁ దన్నుచు న
వారిగ నా పరిచర్యలందు న
య్యకలుషమూర్తి తొంటి మున
లయ్యు సుమా। యనుమాన మేటికిన్. ౯౨

క. అని కథ ముగియించినతో
డన రాట్పుత్రుఁడు పుటపుటం దెగిపోయెన్
గనువిచ్చి చూచినంతన
దినకరమండలము తూర్పుదిక్కున నవ్వెన్. ౯౩

# అ నా థ

గీ. పరుల దుర్గతిఁ గని గుండె గఱఁగి వగచు
సదయహృదయుల వీక్షణాంచలమునందుఁ
బుట్టుచుండును కన్నీటిబొట్టువోలె ;
ఏఁడి భగవంతుఁ డని సంశయింతువేల ?

# అనాథ

ఉ. అన్నముఁ బెట్టవే యనుచు
నల్లరిసేయు నమంగుబిడ్డలన్
దిన్నగ మారడించుచు వి
ధిం దలపోయుచు నొక్కపేదరా
లన్నముఁ దిన్న కొండొక ధ
నాఢ్యుని బంగరుమేడ ముంగిటన్
దిన్నెల వేగుచుండె నతి
దీనత మున్నొకనాఁటి రాతిరిన్. ౧

ఉ. ఏతలి కన్నదో ! వ్యథల
వీడుట కీ విరుపేదరాలి న
న్నాతికి బిడ్డ లార్వురు తి
వంగల ఱెక్కలు రానివారు, తం
జీతవి యెంచెనో వలువ
సేయు విలాపమొ ! చంటిబిడ్డయన్
ప్రేమతఁ దగిల్చుచుం
బురుదు వోసిననాఁడ గతించె భర్తయున్. ౨

గీ. అతఁడు వోయినవెనుకఁ బిత్ర్యమగు ధనము
జోలెయును నంచి దొరకె నిల్లాలి కయయొ !

బిడ్డలా నేదరులు చంటిబిడ్డ యొకతె
యెట్లు పోషించు ? నెటువోవు ! నేది దిక్కు ?

గీ. అధిక దైన్యంబు మోముల నధివసింప
నడచు పీనుంగులో యనఁ గొడుకుఁ గుఱ్ఱ
లామె వెనువెంట నడువ గ్రామాంతరంబు
వాసి వచ్చిన దొక యమావాస్యనాఁడు.

ఆ. ఒడలిమీఁది బట్టయును సత్తుగాజు లా
జోగురాలి యాస్తి భోగమెల్ల ?
నేడు పొట్ట లింక నేరీతి నిండునో
బ్రతుకు లెట్లు తెల్లవాఱఁగలవొ !

ఉ. 'నాయనలార ! మీకడుపు
నం గల యాఁకటిచిచ్చు లార్ప నా
కాయముదక్క గవ్వయును
గల్గదు నాకడఁ దెల్లవాఱినం
బోయి గడించి తెచ్చెదను
బోసము నోపిక పట్టుఁడయ్య అ
మ్మాయికిఁ గూడఁ బాలు కఱ
వైనవి యన్నములేమి నాకునున్.'

ఆ. అనుచు నురలివచ్చు నశ్రుబిందువులను
దుడిచికొనుచు జంటబుడుతదానిఁ

జిచ్చి కొట్టుచుండె క్షితిమండలం బెల్లఁ
గునికి నిద్రవోవు కుటిలరాత్రి. ౪

క. ఉప్పరము నీలియద్దపుఁ
జిప్పవలెం గనటువోయి, చెన్నువహించెన్
గప్పర కప్పర చీకఁటి
తెప్పలపై సింక నావరించుచు నుండెన్. ౫

ఉ. విచ్చిన మల్లెపూవువలె
వేకువయయ్యె. ద్విరేఫఝుంకృతిన్
మచ్చరకించు రాట్నపు వి
నాదము లొప్పె. గళుక్కులుక్కుమం
చచ్చట నిచ్చటం జిలుఁగు
టందెలు మ్రోయ జలంబు దెచ్చుచున్
ముచ్చటలాడు నూరి నన
బోఁడుల సందడు లయ్యె నయ్యెడన్. ౬

మ. పదియాఱేఁడుల జవ్వనము లా
వణ్యంబు మిట్టాడ ను
న్నది లేదన్న ప్రశంస కెక్కి, పిడికిం
టన్ జిక్కు మధ్యంబుతో
బెదరుంజింక కనుంగవం గలుగు త
న్వీరత్న మాయింటి కు

ట్టిని, చూచెం గలయంపిఁ జల్లుచు వసా
రాయం దనాథాంగనన్. ౧౦

శా. ఓసీ! యెవ్వతె వీవు? నీమగవి సౌ
మ్మున్నట్లు పాపిష్ఠురా
లా! సంసారము బెట్టినావు మొగసా
లన్ లేచిపొమ్మంచు నౌ
దాసీన్యంబుగ మాటలాడి, జలపా
త్రవ్ గాలితోఁ దన్నినన్
గాసంతేవిఁ గలంక కయ్యెడల సం
తానంబు వెంటాడఁగన్. ౧౧

గీ. కదలి, చమదెంచి, వీథివృక్షములనీడఁ
గూలఁబడి తూలుచుండెఁ గొడ్కులను దాను
అంత నొక బుద్ధిమంతురా లాదరిద్ర
మూర్తులం జూచి, కరుణించి, ముదలకించి. ౧౨

ఆ. ఓసి పేదరాల! యూర నేఁ డొక గొప్ప
పెండ్లి గలదు, నీకు బిడ్డలకును
గడుపునిండ బువ్వగల, దాగృహస్థుండు
పెట్టుపోఁతలందు వెలితిపడఁడు. ౧౩

ఆ. చలిది గలదు రమ్ము సంతానముం గూడి
ప్రమ్మతంబు షత్తు వాపుకొనుము.

బాలు రక్కటకట తూలుచు మన్నారు
అన్న మెప్పు డింత తిన్నవారొ ! ౧౪

క. ఆకలిదప్పులు దీరెను
నీకమ్మనిమాట విన్న నిర్మలహృదయా
లోకంబునందు నెల్లరు
రాకామలవంటి కఠినురాం డ్రుండెదరా ? ౧౫

చ. చుఱుకు చుఱుక్కునం బలుకు
సూదులు గ్రుచ్చి యదల్చి కాపు సుం
దరి జలకుండికం బదమునం
బడదన్నినచేఁత చిత్తమున్
గఱగఱఁ గోయగా నయిన
గాయము మాన్పె భవన్మృదూక్తి. త
ల్లిరొ ! యెవరింట బుట్టితివి ?
లేమలలో నను మద్ధరింపఁగన్. ౧౬

మ. అనుచున్ గన్నుల నీరు గ్రుక్కుకొని య
య్యెతావులన్ షత్తునన్
గమలం బొట్టలు గ్రుంకి దీనముగ నా
క్రందించు సంతానమున్
గని, తల్లీ ! చనుదెమ్ము నీసుతుల భా
గ్యం బంచునం బోయి వే

కొనితెచ్చెం బులిగూడు భిక్షుటము నా
　　　　కుం బొత్తులం గొంగునన్. ౧౭

గీ. కుడువుమని చెప్పి బంగారు గుడులు గట్టి
పెట్టుచుందురు నరులు నైవేద్యములను
సృష్టికర్తకు, దాని భుజింపఁ డతఁడు
భిక్షుకునిచేతి యెంగిలిపడచ గాక. ౧౮

క. అది యారగించి, పేదల
యుదరంబులు చల్లఁబడియెనో లేదో! నభ
స్పదనమునఁ దిరుగు మేఘము
లుదరంబుల నించుకొనియె నుదధిజలంబుల్. ౧౯

సీ. ఏనుంగు చెక్కిళ్ళపై నివాసము సేయు
　　　　కన్ను మిన్నెఱుఁగని గర్వమునకు
కరుణాలపం బెఱుంగని క్రోలు పులినోట
　　　　వర్ధిల్లు క్రూరస్వభావమునకు
అత్తపత్తిదళంబులం దుట్టిపడుచున్న
　　　　విను ముట్టరాదను నియమమునకు
పురివిచ్చి యాడు నెమ్మలకంఠమునఁ దోఁగు
　　　　కలదు నాకను నహంకారమునకు ౨౦

గీ. గందు టెలుకల ప్రత్యంగకమున నలరు
పరులకొంపలు దివివేయు స్వార్థమునకుఁ

జిక్కుపడకున్న నిరుపేద బక్కదాన ।
కరుణ కిరవైనదాన । స్వాగతము నీకు. ౨౦

చ. కినియుచుఁ బ్రొద్దు నెత్తిపయి
కిం బయనించినదాక, భూమిక
య్యను బవళించి, పొంత నడ
యాడుచుఁ బాడుచు నున్న కూర్మి నం
దనులను ముద్దులాడుచు ము
దంబునఁ దేలుచుఁ బ్రొద్దుపుచ్చుచుం
డెను తరుకోటరంబున న
టించెడు పక్షుల నొక్క పక్షియై. ౨౧

గీ. పంగనామాలు నుదుటఁ దుఱంగలింప
పట్టుపంచలు బొజ్జలఁ బరిహసింప
భోజనమునకు బిరబిరఁ బోవుచున్న
విత్తవంతుల నరసె నప్పేదరాలు. ౨౨

మ. ఎడగాఁ బొమ్మని చీదరించుకొనువా
రీవంక నావంక నొ
త్తిడి సేయం గరమెత్తి మ్రొక్కుచు మహా
దీనంబుగాఁ బ్రక్కకున్
బుడుతల్ దానుఁ దొలంగుచుం బెదరుచుం
బుత్రీసమేతంబు కా

అడవిన్ దాటినయట్లు కష్టమున ర
ధ్యల్ దాటి శీఘ్రంబుగన్. ౨౩

క. పెండిలిగీముం గని క
ట్టెండ కచట నున్న నింబవృక్షముకడఁ గూ
ర్చుండెం గొడుకులతోఁ బెను
గండము గడచినవిధంబుగాఁ గరుణముగాన్. ౨౪

ఉ. త్రొక్కుడుబండిపై నడక
క్రొత్తగ నేర్చిన షోకిలా యొకం
డెక్కడనుండియో యచటి
కేగుచు నంకెకురాని భార్యతో
జిక్కులనందు భర్తవలెఁ
జేతులపట్టుఁ దొలంగి వ్రేల్మిడిన్
ముక్కున నెత్తు రొల్కఁబడి
పోయె గుభిల్లనఁ బేదరాలిపై. ౨౫

చ. ముసలిది చచ్చె చచ్చెనని
మూఁగిరి కొందఱ, అతండు క్రుద్ధుఁడై
కసరుచు లేచి కన్నులకు
గావరమా? యటఁ జావకుంటివా?
పసరమ! యంచు రక్తమునఁ
బైవసనంబు మునుంగుచుండఁగా

విసుగును సిగ్గు నాస్యమున
వ్రేల గమించుచు నుండె వీథులన్. ౨౬

క. పిల్లలు 'గీ బే' యనుచును
గొల్లల రోదింపఁ గట్టుకోక రుధిరపు
న్వెల్లువను మునుఁగ నల్లన
నల్లాడుచు లేచెఁ బేదరాల్ రాల్గరుగన్. ౨౭

ఉ. ఏఁడు సముద్రముల్ గడచి
యెక్కడ నేపనిమీఁదఁ బోయి యు
న్నాఁడవురా ! పరాత్పరుఁడ !
నా కడగండ్లకు మేర యున్నదా ?
యేడకుఁ బోవుదాన ? నెటు
లీ కసుగందుల పొట్ట నించు నీ
యాఁడుదటంచు నేడిచె మ
హాకరుణంబుగ డొక్క క్రుంగగన్. ౨౮

క. అక్కడ నిలిచినవారల
నొక్కండును నేల కొఱఁగియున్న పడఁతిపై
నక్కటిక మూని ముట్టరు
దిక్కు దెసయు లేనివారిస్థితి యింతెకదా ? ౨౯

చ. అట నొక మేడపై సరస
మాడుచు దంపతు లిద్ద ఱప్పు డ

చ్చట గుమిగూడియున్న జన
సంఘము నారసి, పృచ్ఛసేసి, యా
రటపడి, క్రమ్మఱం బ్రణయ
రాజ్యవిహారము సేయఁ జొచ్చి ర
క్కట! సుఖ మొక్కచోటఁ గడ
గం డ్లొకచోటఁ గదా వసుంధరన్! ౩౦

క. పరమేశు విలాసమ్ములు
కరము దురూహ్యములు, శిశువుకాయమునందున్
జిఱుగాయమేని లేకతి
సురక్షితముగా హసించుచుం బడియుండెన్. ౩౧

గీ. ఓయి! నాస్తికుఁడా! విను మొక్కమాట
అరసియుందువు ఘోరదృశ్యంబు నిచట
మృత్యుదేవత కోఱలు మెఱయునపుడు
శిశువు నే మహాశక్తి రక్షించెనోయి; ౩౨

సీ. పరువెత్తివచ్చు పర్వతమాలికలవంటి
జలధిభంగముల నవ్వలిక గదిమి
బ్రహ్మాండగోళంబుపైఁ బ్రయాణము సేయు
వినబింబమును తూలనీక నిలిపి
పెళపెళార్భటుల మర్త్యులమీఁది కుఱికెడు
పిడుగుల నోరగా విసరివయిచి

సృష్టిలో నొక చిన్నిచీమ కాలముసేయ
పొడమిన కన్నీట మునిఁగి తేలి

గీ. గడియ తీరికలేక లోకమును గావ
పరువు లిడుచుండు దీనులపాలివాఁడు
నిజకరాబ్జంబు నీచిట్టి నిసుఁగుమీఁద
నిలిపె నొక నిమేషం బది నీవెఱుఁగవు. ౩౩

ఉ. చేరువనుండి యప్పడఁతి
చేటు సమస్తముఁ జూచుచున్న సం
సారులలో నొకండు కడు
జాలి వహించి భిషక్కునింటికిం
జేరిచి యంద నుంద నొక
ని న్నియమించి చికిత్స చేయగా
నాఱు వరాల రొక్కము ని
రాకులుఁడై యిడె వెజ్జు దోసిటన్. ౩౪

క. ఓ లలన! నీ మగం డొక
మాలది పడిపోవ నంటి మైలపడియె వై
ద్యాలయముఁ జేర్చినాఁ డిఁక
నీలాగున నయినఁ గుడియు నెడమయు లేదా? ౩౫

గీ. ఎవ్వరికి లేని పుణ్యంబు నితఁ డొకఁడె
దాచికొనువచ్చుఁ గాబోలు నాతి మిన్న!

యెవరి కర్మము వారిది యీ వెఱ్ఱిగవా ?
ముక్తి కలుగునె మాలలఁ బలిమికొనిన ? ౩౫

ఆ. అనుచు నమ్మలక్క లతని యిల్లాలికిఁ
ద్రావి రెలమిఁ గ్రోధరసము నబల
శివము పట్టినట్టు చిందు ద్రొక్కుచునుండెఁ
బ్రకుపితోగ్రశంభురాణి వోలి. ౩౬

క. గంగను మునిఁగిన భక్తుని
యంగంబుల నోలలాడు నానందం బు
ప్పొంగెడు నెదతో సదనము
ముంగిట నడుగిడిన భర్త మోముం గనుచున్. ౩౭

క. రావలవ దింటిలోనికి
నావల నిలుచుండి స్నానమాడు మనుచుఁ గ
న్గ్రేవల నదరులు గురియగ
నావెలఁది వచించె విభు ననాదరణమునన్. ౩౮

చ. ఇది యొక క్రూరురాలు, ఇపు
డేను వివాదము పెట్టుకొన్నచోఁ
బదుగురు నన్నుఁ దిట్టి, తల
వంపులు సేయుదు రూరకుంట యి
య్యదనున నుత్తమం బని, వి
జాంగన నిల్చినచోట నిల్చి కో

విదమతి, స్నానలీల నెఱ
పెం గులభేద పిశాచత్వ ప్తికై. ४०

గీ. భోజనము జేసి కేలఁ దాంబూల మంది
పోకచెక్కలు రెండింటి బుగ్గ నునిచి
చిఱుత రతనాలపీఁట నాసీనుఁ డగుచు
వింతి నాహ్వాన మొనరించి మృదులఫణితి. ४౧

చ. 'అలుక శమించెనా ? జలక
మాడినయంతనె ? మాలదాని పి
ల్లల కడగండ్లు సూచి బహు
శంబుగ దప్తమునందు నా మనో
జలజము మైలవడ్డ దది
స్నానము చేసెనె ? వెఱ్ఱిదాన ! యీ
వెలుపలి శుద్ధి జీవులకుఁ
బెట్టునె ? పోయునె ? ముక్తి నిచ్చునే ?' ४౨

క. స్నానము సంధ్యావందన
మేనాఁడో ! మఱచినాఁడ విపుఁ డీవు కిర
స్తానులలోఁ గలయుటకొఱ
కా నీతులు సెప్పుచుంటి ? వనుచు విముఖియై. ४౩

చ. పరుగిడు నల్లత్రాఁచువలె
భామిని కీల్జడ సంచలింపఁగా

శిరము మఱల్చి లేచి నిర
సించుచు ముంగిఁటి కేగె, నంత నా
నరసుఁడు కోపగింపక, వి
చారము సేయక, స్వీయకార్యత
త్పరుఁ డయి లేచిపోయెఁ, బెడ
వాదన సేయరు నీతికోవిదుల్. ౪౧

క. తన పనులు మాని మఱునాఁ
డనాథ శరణాలయంబునందు విడిచె న
య్యానదకుమారులఁ; గరుణా
వనవిధులకుఁ బరహితంబు పబ్బంబు గదా? ౪౨

గీ. మేనిగాయంబు లలనల్ల మానిపోవ
వనిత కాలక్రమంబునఁ బట్టి గట్టె,
వసుధపై నూక లున్న సంపన్నుఁడెంతొ
బడుగుపేదయు మృత్యుదేవతకు నంత! ౪౩

క. ఒక యరుణోదయమున భి
క్షకుఁ బోవుచునుండ నిందు కౌతుకమతులై
పకపక నవ్వుచు మూగిరి
స్వకుమారులు చక్కలాడి పదినవిధమునన్. ౪౪

ఉ. పోయిన ప్రాణముల్ మగుడఁ
బొందినిఁ జొచ్చినలీలఁ దంద్రులా

ఁరా ! యని కౌఁగిలించుకొని,
యాసమెయిం గడు ముద్దులాడి, తా
నీయెద నాయెదం బికిర
మెత్తిన రొక్కము నాఱు దమ్మిడీ
లాయమ పంచియిచ్చె హృద
యంబును బంచినలీల వారికిన్. ౪౮

క. అన్నము సరిపోవునె ? నా
కన్నకొడుకులార ! విసిఁగి కసరుకొనరుగా
చిన్నసహోదరు ? నచ్చట
నున్న మహామహులు చూతురో మిమ్ము దయన్. ౪౯

క. జగడములు పెట్టుకొనకుఁడు
వగఁగుందిన నాదరించువా రెవ రన్నా
యగచాట్ల నందు నడపి
నుగు నేనుండుదునొ ! చత్తునో ! సుతులారా ! ౫౦

క. అని పెద్దకొడుకు కడుపునఁ
దన శిరమును నిలిపి కొంత తడవు వగచి, రం
డని పిలుచు చదువులయ్యను
గని చేతులు మోడ్చి, బాష్పగంగాముఖియై. ౫౧

ఆ. వీరు దిక్కు లేనివారు పంతులుగారు !
ప్రేమతోడ నాదరింపవలయుఁ
గూలి నాలి జేసి కొంత శక్తికొలంది
ముట్టఁజెప్పుకొందు ముందు కనుము. ౫౨

క. చరణముల నంటినం గురు
వరుఁడు కనికరించి దుఃఖపడవలదు సతీ!
పరమేశ్వరుండు లేఁడా?
నరుండు వరు నుద్ధరించునా? వెఱిదానా!

చ. లలన! యొకమ్మ పెట్టు కబ
ళంబు భుజించుచు మందభాగ్యవై
నలువురి యిండ్లపంచల ది
నంబులు బుచ్చెదు నీ బహూకృతుల్
వలయునె? తప్పు సుమ్మిటుల
బల్కుట; వర్ణన కందరాని బి
డ్డలపయి నున్న మోహ మక
టా! పలికించు ననేక రీతులన్.

క. బారెడు ప్రొద్దెక్కిన దిఁక
రా రండని పిలువ బిరబిరం జెలియలికిన్
నూరారు ముద్దు లిడి చని
దూరు వెడలి బాల రండయుం జరుదేరన్.

చ. "ఇది పొలిమేర రాయి, జన
నీ! యిక విల్వ్యము రేపటెండ యు
మ్మదమునఁ గందిపోవును సు
మా! మన చిట్టిది, వచ్చి పోవుచుం
డెద" మని, పెద్దవాఁడు దయ
నీయముగా వచియింప, శోక వా

రిదము వెలార్చు బాష్పవిబి
రీసతరంగితగండభాగమై. ౩౬

చ. చివిగిన పైఁటకొంగు నొక
చేతఁ దనూజ శిరాన నుంచి, నం
దను లెదమై వీక్షణ ప
థంబును దాఁటివదాకఁ జూచి, వె
చ్చని హృదయంబులో వదువ
సాగె నవాథ పురంబువంకకున్
గనుల మెలంగు బిడ్డల వి
కాస ముఖంబులు సంస్మరించుచున్. ౩౭

ఉ. పచ్చని వన్నెతోఁ జిగురు
బట్టి పసందులు పిండ వాలిగా
దుప్పచ్చులితంబు పేయఁ దల
లూచుచు నున్న పొలాలు దాటి య
య్యచ్చఁపు జోగురాలు పుర
మల్లనఁ జొచ్చి కుమార్తె నెత్తి పా
లిచ్చుచుఁ గూరుచుండె నొక
వృక్షమునీడ క్షుధాకులాంగియై. ౩౮

సీ. ఎవఁ డారగించు నమృతభోజనంబున
గలిపెనో యీలేమ గంజిబువ్వ
ఎవఁడు వాసముసేయు శృంగారసౌధాన
మునిఁగెనో యిన్నారి పూరిగుడిసె

## అ నా థ

సీ. ఎవని దేహముమీఁది ధవళాంబరములలో
నొదిగెనో యిన్నాతి ముదుకపంచె
ఎవఁడు దేహము పేర్చు మృదుతల్పములలోన
నక్కెనో యీయమ్మ కుక్కిపడక

గీ. వసుధపై నున్న భోగసర్వస్వమునకు
స్వామిత వహించి మనుజుండు ప్రథమముందు
నెవఁ డపహరించె నేమయ్యె నీమె సుఖము
కలుష మెఱుఁగని దీని కొడుకుల సుఖంబు ? ౨

క. ఉఱుములు మెఱుపులు గల యొక
శరదము గగనమున మసలి క్షణకాలమునన్
గురిసెం బ్రచండవర్షము
విరులు గవియ మన్ను మిన్ను నేకమగు గతిన్. ౩

క. జడివాన గురియులోపల
నడువీధికి నడచి మన యనాథ శిశువుతో
గడగడ వడఁకుచు నొక చా
వడిలోనికిఁ బోయి నిలువఁబడియె బెదరుచున్. ౪

ఆ. వానలోనఁ దడసివచ్చిన పెంపుడు
కుక్క కుపచరించు నొక్క పురుషుఁ
డాగ్రహించి పంచ నంటుకొన్నావఁటే
యరుగు మరుగు మనుచు నాదరించె. ౫

తే. ఈ పసిబిడ్డతోడ నీవు
వేడకుఁ బోయెదనయ్య యచ్చటన్

UNIVERSITY OF HYDERABAD
INDIRA GANDHI MEMORIAL LIBRARY
HYDERABAD (A. P.)

Cl. No. T 81 J318 Acc. No 155

DATE DUE

DURATION OF LOAN - Not later than the last date stamped below, failing which fine as per Library Rules will be charged.

INDIRA GANDHI MEMORIAL LIBRARY

Acc. No. 155

Call No. T 81

Author J38

Title

UNIVERSITY OF HYDERABAD
INDIRA GANDHI MEMORIAL LIBRARY
HYDERABAD (A. P.)

1. Books / Journals should be returned on the due date.

2. Borrowers are responsible for every book / journal taken by them and will be expected to pay for any book / journal damaged, defacted or lost.

Help to keep the book fresh and clean